క్లుప్తంగా

తెలంగాణ ప్రజా సేన ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజక్క



ఏటూరునాగారం: తెలంగాణ ప్రజాసేన పార్టీ నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏటూరునాగారం గ్రామానికి చెందిన కొప్పుల సరిత అలియాస్ రాజక్కను బరిలో దింపనున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజక్కను గెలిపించుకోవడానికి ప్రజా సేన కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజా సేన బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో బహుజనుల బలం చూపించుకోవడం కోసం రాష్ట్రంలో 20 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

కొమురం భీం వర్ధంతి



వెంకటాపురం(కె): మండలంలో కొమురం భీం వర్ధంతిని ఆదివారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొమరం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు చింత సోమరాజు మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన వీరుడు కొమురం భీం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దిబోయిన సర్వేశ్వరావు, ఆదివాసీ నవ నిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహామూర్తి, వాసం నాగరాజు, చిరంజీవి, చిటిబాబు, ప్రశాంత్ అర్జున్, విష్ణుమూర్తి రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వకు గండి



శాయంపేట : మండలంలోని జోగంపల్లి శివారు మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వకు శనివారం రాత్రి గండి పడింది. గండి ద్వారా నీరు చలివాగులోకి ప్రవహించాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు సమాచారం ఇవ్వగా, చలివాగు తూము షట్టర్ మూసి వేయించి నీటిని నిలుపుదల చేయించారు. ప్రాజెక్టు ద్వారా అధికారికంగా 3067 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, మరో రెండు వేల ఎకరాలకు అనధికారికంగా సాగు నీరు అందుతోంది. ప్రధాన కాల్వ ద్వారా శాయంపేట, పరకాల, రేగొండ, మండలాలకు సాగునీరు అందుతుంది. కొత్తగా నిర్మించిన బ్రిడ్జి పక్కనే ప్రధాన కాల్వకు గత ఏడాది గండిపడగా, అధికారులు తాత్కలిక మరమ్మతు పనులు చేపట్టారు. కాల్వ కుంగిపోవడంతో నీటిని తక్కువగా సరఫరా చేస్తున్నారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించాలని రైతుల కోరారు. దీంతో కాల్వకు సంవృద్ధిగా నీరు విడుదల చేయడంతో గత నెల నుంచి నీరు పారుతోంది. శనివారం రాత్రి ప్రధాన కాల్వకు గండి పడడంతో నీరంతా చలివాగులోకి మళ్ళాయి. దీం స్థానిక సర్పంచ్, అధికారులు చలివాగు తూము షట్టర్ మూసి నీటి సరఫరాను నిలిపివేశారు

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



భూపాలపల్లి రూరల్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్: ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. మున్సిపాలిటీ పరిధిలో 29వ వార్డులో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ.. బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాన్ని పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ రాజబాబు, 29వ వార్డు ఇన్‌చార్జ్ అల్లూరి కుమార్, వార్డు అధ్యక్షుడు గోగుల శ్రీనివాస్ రెడ్డి, బెల్లం ప్రసాద్, బండారి మధు, యూత్ అధ్యక్షుడు గసికంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో పూజలు

భూపాలపల్లి రూరల్: గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ.. బీఆర్ఎస్ పార్టీ అర్బన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క ,సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోగు మల్లయ్య, నాయకులు దొంగల శంకర్, బొచ్చు రవీందర్, బోయిని మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకోమటిపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామంలో ఆదివారం జెడ్పీటీసీ జోరుక సదయ్య ఆధ్వర్యంలో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెరుగు రాజయ్య, ఉపసర్పంచ్ మంద సంజీవరెడ్డి, గ్రామ అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్, ఉపాధ్యక్షులు జక్కుల రమేష్ యాదవ్, వేషాల శ్రీకాంత్, సోషల్ మీడియా మండల్ కోఆర్డినేటర్ రాజు పటేల్, మంద నరోత్తం రెడ్డి, భిక్షపతి, ముత్యాల శ్రీనివాస్, మంద కొమురయ్య, మంద పద్మయ్య, దశరథం, సదయ్య, ఓదేలు, యూత్ నాయకులు మెరుగు హరీష్, దానవీర శివ తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: పెద్దకోమటిపల్లిలో..

ఎన్నికల నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

టేకుమట్ల: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని బ్లూకోట్ వర్టికల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని పంగిడిపల్లి, వెలిశాలలో ఎన్నికల కోడ్, సైబర్ క్రైం, గుడుంబా నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉంది కావున నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా అసత్య ప్రచారాలు చేస్తే కేసులు తప్పవని అన్నారు. రోజు రోజుకు సైబర్ క్రైంలు పెరుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్‌కు వచ్చే మెసేజ్‌లకు స్పందించాదని, ఓటీపీ అడిగితే చేప్పొద్దన్నారు. లోన్‌యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ క్రైం ఉచ్చులో పడి మోసపోతే వెంటనే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ మహేందర్, సంతోష్, సుగుణాకర్ తదితరులు ఉన్నారు.

క్షుద్రపూజల కలకలం

మహాముత్తారం: మండలంలోని కోనంపేట వాటర్ గ్రిడ్ మూలమలుపు వద్ద శనివారం రాత్రి కోడి, నిమ్మకాయలు, పసుపు అన్నం, దుస్తులతో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు ఉండటంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. పదిహేను రోజులకు ఒకసారి గ్రామం పొలిమేర వద్ద క్షుద్రపూజలు చేయడంతో గ్రామస్తులు సాయంకాలం సమయంలో ఆ ప్రాంతానికి వెళ్లడానికి జంకుతున్నారు.

అధికారంలోకి రాగానే హామీల అమలు



ప్రచారం చేస్తున్న నాయకులు

మల్హర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో నాయకులు పార్టీ మేనిఫెస్టో కార్డులను ఆదివారం గ్రామస్తులకు అందించి, వివరించారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, మాజీ ఎంపీపీ ఇసనపు రవి, మహిళ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ఉపసర్పంచ్ ధరావత్ శారధ రవి, గ్రామా శాఖ అధ్యక్షుడు కన్నూరి రవి, బూత్ కమిటీ అధ్యక్షుడు కన్నూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి సిద్ధమతున్న గిరిజనేతరులు!



సమావేశంలో పాల్గొన్న గిరిజనేతరులు

మంగపేట: మండలంలోని గిరిజనేతరులు మరో ఉద్యమానికి సిద్ధమతున్నారు. మంగపేట మండలం షెడ్యూల్డు, నాన్ షెడ్యూల్డు అనే విషయంపై గిరిజన గిరిజనేతరుల మధ్య పంచాయతీ నెలకొన్న విషయం తెలిసిందే. ఈ విషయంలో హైకోర్టు, సుప్రీకోర్టు గిరిజనులకే అనుకులంగా తీర్పు ఇచ్చింది. గిరిజనులకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చినప్పటికి మండలంలో కావాలని ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, స్థానిక ఎన్నికలు నిర్వహించే వరకు తాము మండలంలో ఎలాంటి ఎన్నికల్లో పాల్గొనేది లేదని మండలంలోని గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు పలు సందర్భాలుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కొద్ది రోజుల క్రితం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకానికి గిరిజనేతరులు అర్హులు కాదనే విషయంపై కోర్టు స్టే ఇచ్చింది. మండలంలో ఇప్పటికే ఏజెన్సీ పేరుతో మండలంలోని గిరిజనేతరుల భూక్రయ విక్రయాలు నిలిపి వేయడం, భూ యజమానుల పేర్ల చేర్పుల మార్పులు, రిజిస్ట్రేషన్ నిలిచి పోయాయి. ఇప్పుడేమో గృహలక్ష్మి పథకం కూడా వర్తించకుండా తమను దూరం చేయడంపై గిరిజనేతరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో తాము ఓట్లు ఎందుకు వేయాలి, ఎవరికి వేయాలి అనే విషయంపై చర్చించేందుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది గిరజనేతరులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈనెల 30న మండలంలోని గిరిజనేతరుల అందరితో మరో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. దీంతో అటు స్థానిక ఎన్నికలు నిర్వహించే వరకు ఓట్లు వేయమని గిరిజనులు, తమకు హక్కులు లేనిది ఓట్లు ఎందుకు వేయాలని గిరజనేతరుల ఉద్యమం ఎన్నికల ముందు తెరపైకి రావడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోననే ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

ప్రజలను మోసం చేసిన కేసీఆర్



గోవిందరావుపేట: మాట్లాడుతున్న సీతక్క

మంగపేట: హామీలను గాలికి వదిలి గారడి మాటలతో అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశాడని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని కమలాపురం, మంగపేట, బోరునర్సాపురం, నర్సింహాసాగర్, మల్లూరు, రమణక్కపేట తదితర గ్రామాల్లో సీతక్క ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నుంచి భారీగా మహిళలు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. ప్రజలు తనపై నమ్మకంతో రెండు పార్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలించారని, తాను ప్రతి పక్ష పార్టీలో ఉన్నప్పటికీ తనవంతు బాధ్యతగా ప్రజల సమస్యలపై ప్రభుత్వంపై అసెంబ్లీ సాక్షిగా పోరాడిన విషయం ప్రజలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, మండల సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాధాకృష్ణ, బీసీసెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారయణ, నాయకులు భగవాన్‌రెడ్డి, చాద మల్లయ్య, నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఉన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలో, పస్రాలో పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని సీతక్క ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు బద్దం లింగారెడ్డి, వెంకటేశ్వరరావు, ఎల్లారెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



చిట్యాల: కాంగ్రెస్‌లో చేరిన వారితో సత్యనారాయణరావు



పలిమెలలో..

పలిమెల: మండలంలోని పలిమెల, కామన్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శ్రీనుబాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్ శకుంతలసమ్మయ్య, ఆలం విశ్వనాథ్, వాసం బక్కయ్య, కురసం బాబు, జనగాం రమేష్, సుజాత, జనగామ సినేసులు, గోమాత సారయ్య, సురేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన 20మంది యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గుర్రంపేటలో..

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారిని ములుగు ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గౌడ సంఘం నాయకుడు ముక్కెర సాయిలు, రజక సంఘం అధ్యక్షుడు సాంబయ్య, సమ్మక్క-సారలమ్మ కమిటీ చైర్మన్ కొండపర్తి సారంగపాణి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ ముక్కెర తిరుపతి, గాజ సమ్మయ్య, లక్ష్మీదేవర పూజారి సారయ్య, మైనార్టీ అధ్యక్షుడు యాకుబ్, నగర సంఘం పెద్దలు గుంటి చేరాలు, వార్డు మెంబర్ కొండపర్తి స్వప్న, ముక్కెర పెద్ద సాయిలు, ముక్కెర సునీత రమేష్, గుడాల శ్రీను తదితరులు పార్టీ చేరారు. అలాగే గుడాల శ్రీనుతో పాటు, గుర్రంపేట యూత్ సభ్యులు ఎమ్మెల్యే సీతక్క గెలుపు కోసం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, సుబ్బక్కపల్లి సర్పంచ్‌సుమన్ పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని లక్ష్మీపూర్‌తండా, రాంచంద్రాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరిగి బీఆర్ఎస్‌లోకి..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

పలిమెల: మండలంలోని కామన్‌పల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం శ్రీనుబాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, సర్పంచ్ ఆలం సత్యనారాయణ, రేగ నరేష్, సీనియర్ నాయకులు మడే సత్యనారాయణ, కుమ్మరి తిరుపతి మాట్లాడుతూ.. బలవంతంగా పార్టీలు మార్చుకుంటే ఊరుకునేది లేదన్నారు.

ఏటూరునాగారం: బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిమయం అయిందని అందుకే ఆ పార్టీని వీడుతున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సోనవ నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, వావిలాల నర్సింహారావు ఉన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిరావాలి

నర్సంపేట: హైదరాబాద్‌లో నవంబర్ 18న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు, నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇందిరమ్మనగర్ కాలనీలో మాదిగ యువసేన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మహాసభకు నియోజకవర్గంలోని మాదిగలు, ఉపకులాలు, ప్రజలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మునిగె యాకుబ్, కొలకనూరు నిరంజన్, బోయిని నారాయణ, జాంబవ్, గుండేటి వీరేష్, చిలుక కుమార్, జన్ను గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కమలాపూర్ : వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన పూజారి సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వడ్డెర కులస్తుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి విజేందర్, ఉపాధ్యక్షులుగా బొంత శ్రీనివాస్, శివరాత్రి లింగయ్య, కార్యదర్శులుగా పల్లపు కుమారస్వామి, పల్లపు శ్రీను, సంపంగి యాకస్వామి, ఓర్సు తిరుపతి, శివరాత్రి రాకేష్, గౌరవ సలహాదారులుగా ఆలకుంట నర్సింహులు, కస్తూరి ముత్యాలు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల పెద్దలు, పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు



మరమ్మతు పనులు చేయిస్తున్న నాయకులు

ములుగు రూరల్: మండలంలోని జగ్గన్నగూడెం శివారు ప్రాంతంలో గతంలో కురిసిన వర్షాల కారణంగా రోడ్డు కోతకు గురి కావడంతో బీఆర్ఎస్ నాయకులు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ మేరకు ఆదివారం జగ్గన్నగూడెం గ్రామ అధ్యక్షుడు అప్పాజీ అయిలయ్య ఆధ్వర్యంలో రోడ్డుకు మొరం పోసి తాత్కాలిక పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్‌కుమార్, వేల్పూరి సత్యనారాయణరావు, మోహన్, చిట్టిబాబు, లియాకత్, అంకూష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

మంగపేట: మండలంలోని రమణక్కపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ కోడం బాలకృష్ణ తల్లి రామక్క ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా, మండల పార్టీ సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంభశివరెడ్డి, యానయ్య, పూజారి సురందర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన బద్దుల సమ్మక్క ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకులు ఆదివారం పరామర్శించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్ ఆదేశాల మేరకు చేయూతనందించినట్లు ఉప సర్పంచ్ లింగంపల్లి సుమతి రవీందర్‌రావు తెలిపారు. ఆయన వెంట నాయకులు తూముల మనోహర్, మూల జగదీశ్, గుండబోయిన శ్రీహరి, రాములు, సరేష్, కిరణ్, సుమంత్, బాలరాజు, బాలాజీ, రాకేష్, సత్యనారాయణరావు, జితేందర్‌రావు తదితరులు ఉన్నారు.

బెల్టుషాపులపై దాడులు



స్వాధీనం చేసుకున్న మద్యం

గోవిందరావుపేట: గుడుంబా, బెల్టుషాపులపై పస్రా ఎస్సై షేక్ మస్తాన్ దాడులు నిర్వహించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో గోవిందరావుపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో గోవిందరావుపేట గ్రామానికి చెందిన గట్ల నాగేశ్వరరావు వద్ద రూ.3,026 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే పాపయ్యపల్లి, పస్రా గ్రామలలో గుడుంబా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి పాపయ్యపల్లిలో నునావతు రాజు వద్ద 10 లీటర్ల గుడుంబా, గాంధీనగర్‌లో కుంతవతు సునీత వద్ద 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం, గుడుంబాను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి



ఏటూరునాగారం: మానసపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గోవిందరావుపేటలో..

ఏటూరునాగారం: నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మానసపల్లి, సీఎస్ఐ వీధుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మూర్తి, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్, సప్పిడి రాంనర్సయ్య, సలీం, రాంబాబు, కోట నర్సింహులు, ఖాజాపాషా, తాడూరి రఘు, కాళ్ల రామకృష్ణ, చంద్రం, ఖలీల్, కాకులమర్రి భాస్కర్‌రావు, ఉన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని పస్రాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూరపనేని సాయి కుమార్ అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటి కొండ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు హాజరై మాట్లాడారు. బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫేస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో బుర్ర సరేందర్ గౌడ్, భుక్య దేవ, హేమాద్రి, ప్రధాన కార్యాదర్శి లకావత్ నరసింహ, ఉట్ల మొహన్, పృథ్వీరాజ్, సమ్మిరెడ్డి, భుక్య సుమలత, గజ్జి ఎలందర్, వెంకన్న, దామోదర్ రెడ్డి, యాకుబ్, భద్రయ్య, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.